# లోక్‌పాల్

## ఎలా సాధించుకుందాం?



# LOKPAL

## What Next?

జయప్రకాష్ నారాయణ్

లోక్‌సత్తా పార్టీ



# లోక్‌పాల్ - ఎలా సాధించుకుందాం?

# Lokpal -What Next?

*(Telugu & English)*

*By* Dr. Jayaprakash Narayan

*Published by* *Lok Satta Party* | *January 2012* | *Rs.5*

*Lok Satta Party HQ, H.No: 8-2-674B/2/9, Plot # 93, Happy Valley,*
*Road No: 13A, Banjara Hills, Hyderabad -500034* | *www.loksatta.org*
*☏ 91 40 23311817,23311819, 23311820, 23312829*

# మా మాట

**అవినీతి** అంతానికి బలమైన లోక్‌పాల్ కావాలన్నది దేశ ప్రజల ఆకాంక్ష అయింది. అందువల్లనే అన్ని రాజకీయ పార్టీలు బలమైన లోక్‌పాల్ నినాదాన్ని అందిపుచ్చుకున్నాయి. కానీ అందరూ శ్రీవైష్ణవులే అన్నట్టు అంతిమంగా పార్లమెంటులో బిల్లు మాత్రం ఆమోదానికి నోచుకోలేదు. ఇప్పుడు పార్టీలు ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకుంటున్నాయి. బలమైన లోక్‌పాల్‌కు రూపం ఇచ్చే అన్వేషణలకు బదులు రంధ్రాన్వేషణలకే పరిమితం అవుతున్నారు. జాతీయ, ప్రాంతీయ పార్టీల తేడాలు లేకుండా అన్ని పార్టీలూ సంకుచిత రాజకీయ ప్రయోజనాలకి లోక్‌పాల్‌ను బలిపీఠానికి చేర్చాయి.

వీటికి భిన్నంగా లోక్‌సత్తా పార్టీ సమస్యలో భాగం కాకుండా 'పరిష్కారంలో భాగం కావడానికి' ప్రయత్నాలు ప్రారంభించింది. లోక్‌పాల్‌ను సాధించుకోడానికి ఇప్పుడేం చెయ్యాలో ఆచరణ సాధ్యమైన మార్గాలను అన్వేషించి ప్రకటిస్తున్నది.

లోక్‌సత్తా పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ జయప్రకాష్ నారాయణ్ రాజ్యాంగ నిపుణులుగా పేరెన్నికగన్నవారు. ఎన్.డి.ఎ ప్రభుత్వం ఏర్పాటు చేసిన రాజ్యాంగ సమీక్షాసంఘంలోని ఉపసంఘం సభ్యులుగా పనిచేశారు. యు.పి.ఎ ప్రభుత్వం ఏర్పాటు చేసిన జాతీయ సలహామండలిలో సభ్యునిగా సమాచార హక్కు చట్టం, జాతీయ ఉపాధి హామీ చట్టం, గ్రామ న్యాయాలయాల చట్టం రూపకల్పనలో కీలకపాత్ర పోషించారు. రెండవ పాలనా సంస్కరణల సంఘ సభ్యులుగా అనేక జటిలమైన సమస్యలకి రాజ్యాంగ సంస్థలు, వ్యవస్థల మధ్య సంఘర్షణకు తావు లేకుండా సమన్వయంతో కూడిన పరిష్కారాలను సూచించడంలో కీలకపాత్ర పోషించారు.

ప్రస్తుతం త్రిశంకు స్వర్గంలో వున్న లోక్‌పాల్‌కు మోక్షం కల్పించడానికి ఆచరణయోగ్యమైన పరిష్కారాలతో **'లోక్‌పాల్‌ను ఎలా సాధించుకుందాం'** అనే పేరుతో రాసిన వ్యాసాన్ని పుస్తకరూపంలో అందిస్తున్నాం. ఇందులో కీలకమైన సమస్యలపై విశ్లేషణలు చేస్తూ పరిష్కారాలను సూచించారు.

బలమైన ప్రజల ఆకాంక్షకు అర్థవంతమైన ఆలోచనని, ఆచరణాత్మకమైన పరిష్కారాలనీ జోడిస్తే ఆ ఉద్యమం తప్పక విజయం సాధిస్తుంది. అందుకు ఈ పుస్తకం దోహదం చేస్తుందని ఆశిస్తున్నాం.

**– లోక్‌సత్తా పార్టీ**

# లోక్‌పాల్ -ఎలా సాధించుకుందాం?




**బలమైన**, స్వతంత్ర ప్రతిపత్తిగల, అత్యున్నతస్థాయి అవినీతి నిరోధక వ్యవస్థ ఏర్పాటు ఊరించి దూరం కావటంతో 2011 సర్వత్రా అసంతృప్తిని మిగిల్చింది. సహజంగానే, ఒకరి మీద ఇంకొకరు పెద్దఎత్తున నిందలు వేసుకోవటం, వేలెత్తి చూపించుకోవటం జరుగుతోంది. అసలు ఎక్కడ తప్పు జరిగింది, తప్పిదాల్ని సరిచేయటానికి మనం ఏం చేయగలం?

అవినీతికి పాల్పడటమో, తప్పుచేయటమో చేసినందుకు ప్రభుత్వంలో ఉన్న రాజకీయ నేతలు, శాసనకర్తలు, ఉన్నతస్థాయి అధికారులపై త్వరితగతిన విచారణ చేపట్టి, ఖచ్చితంగా శిక్షించేందుకు ఉన్నతస్థాయి అంబుడ్స్‌మన్‌ను ఏర్పాటు చేసేలా శాసననిర్మాతల్ని ఒప్పించటం అన్నీ అనుకూలంగా ఉన్న పరిస్థితులలో కూడా కష్టం. తమనితామే శిక్షించుకునే ఏర్పాట్లని ఏ వ్యవస్థా అంత తొందరగా అంగీకరించదు! అందుకు చాలా దృఢసంకల్పం, నైపుణ్యం, అందరి వాదనలనూ సమన్వయం చేయటం, ఆచరణాత్మక దృక్పథం అవసరం. ఈ విషయంలో ప్రభుత్వం, రాజకీయ పార్టీలు, ప్రతిపక్షం, పౌరసమాజం–ఇలా భాగస్వాములందరూ తప్పులు చేశారు. బిల్లులో మంచి నిబంధనలు ఉన్నా కూడా, ప్రజలలో విశ్వాసాన్ని పెంపొందించేలా కొన్ని కీలక నిబంధనలను చేర్చటంలో, భాగస్వాములను కలుపుకునిపోవటంలో, బిల్లులోని బలమైన అంశాలను సమర్థవంతంగా తెలియచేయటంలో ప్రభుత్వం విఫలమైంది. దాంతో ప్రభుత్వ వ్యవహారశైలి కేవలం ప్రతిస్పందనల తరహాలో ఉదాసీనంగా, కాలయాపనతో జాప్యం చేస్తున్నట్టు సాగింది. బిల్లును వ్యతిరేకిస్తున్న పార్టీలు రంధ్రాన్వేషణలతో ప్రజల్ని, మీడియా దృష్టిని ఆకర్షించి ప్రచారం పొందేందుకు పోటీపడ్డాయి. “అసాధ్యమైన అద్భుతం సుసాధ్యమైన మంచికి శత్రువు” అన్న రీతిలో వ్యవహరించాయి. “రాష్ట్రాలపై దాడి” లాంటి పక్కదోవ పట్టించే వాదనలతో చర్చలో పైచేయి సాధించేందుకు, బిల్లును కాలరాసేందుకు ప్రయత్నించి పార్లమెంటు ఇచ్చిన హామీ నుంచి వెనక్కిమళ్లాయి. పౌరసమాజం ఆ సంక్లిష్టతల్ని అర్థం చేసుకుని గౌరవాన్ని, అవగాహనని ప్రదర్శించటానికి బదులు... ఎప్పటికప్పుడు కొత్త లక్ష్యాల్ని ముందుకుతెస్తూ, బాహాటంగానే ద్వేషపూరిత, శత్రుత్వ వైఖరితో వ్యవహరించారు. అందరూ స్థిమితంగా, లోతుగా సమీక్షించుకోవాల్సిన సమయమిది.

పార్లమెంటు ముందున్న లోక్‌పాల్, లోకాయుక్తల బిల్లులో కొన్ని లోపాలున్నాయి. అంబుడ్స్‌మన్‌కు సొంతంగా విచారణ చేపట్టే (సుమోటో) అధికారాలు లేవు, సొంత

పరిశోధనాసంస్థ లేదు. లోక్‌పాల్/ లోకాయుక్తల పర్యవేక్షణలో లేని కేసుల విషయంలో విచారణ చేపట్టటానికి ప్రభుత్వ ముందస్తు అనుమతి కావలసి ఉండటం (ఢిల్లీ ప్రత్యేక పోలీసు ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టంలోని సెక్షన్ 6ఎ), ప్రాసిక్యూషన్‌కు ముందస్తు అనుమతి అవసరం ఉండటం (అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 19, సి.ఆర్.పి.సిలోని సెక్షన్ 197) వంటి అవరోధాలు ఇంకా సి.బి.ఐ, ఎ.సి.బిలకు అలాగే కొనసాగుతున్నాయి. డైరెక్టర్, ఇతర అధికారుల నియామకాలలో, పర్యవేక్షణ, మార్గదర్శకత్వం వంటి అంశాలలో రాష్ట్ర ఎ.సి.బిలు పూర్తిగా ప్రభుత్వ నియంత్రణలో ఉన్నాయి. ఈ బలహీనతల్ని సరిచేయాల్సుంది.

కానీ **మొత్తంగా చూస్తే, బలమైన, స్వతంత్ర ప్రతిపత్తిగల అంబుడ్స్‌మెన్‌ను బిల్లు ప్రతిపాదించింది. ప్రధానమంత్రి, ముఖ్యమంత్రులు, మంత్రులు, ఎం.పిలు, ఎం.ఎల్.ఏలు, సీనియర్ అధికారులు- అందరినీ లోక్‌పాల్/లోకాయుక్త పరిధిలోకి తీసుకొచ్చారు. సి.వి.సి ద్వారా దిగువస్థాయి అధికారులను, ఉద్యోగులను కూడా లోక్‌పాల్ పరిధిలోకి తీసుకొచ్చారు. సి.బి.ఐ డైరెక్టర్ నియామకాన్ని ప్రధానమంత్రి, ప్రతిపక్ష నేత (ఎల్‌ఓపి)తోపాటు భారత ప్రధాన న్యాయమూర్తి ఉన్న కమిటీ ద్వారా చేసే ఏర్పాటు ఉంది.** ముగ్గురిలో ప్రభుత్వానికి ఒక ఓటు మాత్రమే ఉంటుంది. సి.బి.ఐ అధికారుల విషయానికొస్తే, మొత్తం సి.వి.సిలోని ముగ్గురు సభ్యులు, ఇద్దరు ప్రభుత్వ కార్యదర్శులు కలిసి, సి.బి.ఐ డైరెక్టర్‌తో సంప్రదించిన అనంతరం వారిని నియమిస్తారు. లోక్‌పాల్/లోకాయుక్త ఆదేశించే అన్ని విచారణలకు సంబంధించి సి.బి.ఐ, ఎ.సి.బి లోక్‌పాల్/లోకాయుక్తకే జవాబుదారీగా ఉంటాయి. కేసుల ప్రాసిక్యూషన్, ప్రత్యేక కోర్టుల ఏర్పాటు లోక్‌పాల్/లోకాయుక్త పరిధిలో ఉంటాయి. లోక్‌పాల్/లోకాయుక్త ద్వారా ఆస్తుల స్వాధీనం, ప్రత్యేక కోర్టుల ద్వారా ఆస్తుల జప్తు ఏర్పాటు బిల్లులో పొందుపరిచారు. లోక్‌పాల్/లోకాయుక్త నియామకం, తొలగింపునకు సంబంధించి ఉన్న నిబంధనలు వాటి స్వతంత్రప్రతిపత్తికి పూర్తి హామీనిస్తాయి. వీటితోపాటు ఉన్న ఇతర నిబంధనలు అంబుడ్స్‌మెన్‌కి సిసలైన, చాలా ప్రభావశీలమైన అధికారాన్ని ఇచ్చాయి.

ఇది బలహీనమైన, పక్షపాతపూరితమైన లోక్‌పాల్/లోకాయుక్త బిల్లు అనే వాదన వాస్తవాల్ని వదిలేసి కేవలం రాజకీయపరంగా చేస్తున్న ఊకదంపుడు విమర్శ మాత్రమే. ఇది చాలా విచారకర పరిణామం. పార్లమెంటులో జరిగిన చర్చలో ముఖ్యంగా రెండు అంశాలు హోరెత్తి ఆ బిల్లును పక్కదోవ పట్టించాయి. అవి- సి.బి.ఐకి స్వతంత్ర ప్రతిపత్తి, లోకాయుక్త నిబంధనల రాజ్యాంగబద్ధత. ప్రతిష్ఠంభనను తొలగించేందుకు ఆ రెండు అంశాలను క్షుణ్ణంగా పరిశీలించటం అవసరం. ప్రధాని, ప్రతిపక్ష నేత, భారత ప్రధాన న్యాయమూర్తితో కూడిన కమిటీ సి.బి.ఐ డైరెక్టర్‌ను నియమిస్తుంది. ఇది ఎన్నికల కమిషన్, కాగ్, యు.పి.ఎస్.సి వంటి రాజ్యాంగసంస్థలకు కూడా వర్తించని అసాధారణ నిబంధన. ఎస్.పి, ఆపైన అధికారులందరి నియామకాల్ని డైరెక్టర్‌తో సంప్రదించి... సి.వి.సిలోని ముగ్గురు సభ్యులు, ఇద్దరు ప్రభుత్వ కార్యదర్శులు చేస్తారు. సి.బి.ఐ సాధారణ పర్యవేక్షణను సి.వి.సి చేస్తుంది. లోక్‌పాల్ పంపిన కేసులకు సంబంధించి, లోక్‌పాల్‌కు సి.బి.ఐ నివేదిక ఇస్తుంది. తనకు పంపిన కేసులలో సి.వి.సి

కూడా లోక్‌పాల్‌కే నివేదిక ఇస్తుంది. ఈ నిబంధనలన్నిటితోపాటు తన సొంత అధికారులపైన, సి.బి.ఐ, సి.వి.సి సహా అన్ని అవినీతి నిరోధక సంస్థల అధికారుల, ఉద్యోగుల పైన వచ్చిన అవినీతి ఆరోపణల మీద విచారణ చేపట్టేందుకు సెక్షన్ 38 లోక్‌పాల్‌కు అసాధారణ అధికారాల్నిస్తుంది. ఈ సంస్థలలో తప్పు చేసే అధికారులపై ఉద్యోగం నుంచి తొలగింపు, ప్రాసిక్యూషన్, క్రమశిక్షణా చర్య తీసుకునే అధికారాలు లోక్‌పాల్‌కు ఉన్నాయి.

ఈ నిబంధనలన్నిటినీ పరిశీలిస్తే, సి.బి.ఐ ప్రభుత్వ నేతృత్వంలో ఉందనటం చాలా సంకుచిత వాదన అని అర్థమవుతుంది. ఇక పాలనాసంబంధ వ్యవహారాలలో ప్రభుత్వ జోక్యంపై విస్తృతంగా చేస్తున్న వాదన రెండు అంశాలకు పరిమితమైనది. అవి–బడ్జెట్, సిబ్బంది సర్వీసు వ్యవహారాల నియంత్రణ. ఈ రెంటినీ కూడా లోతుగా పరిశీలించి అర్థం చేసుకోవాలి.

భవిష్యత్తు అవసరాలలో సి.బి.ఐకున్న అసలైన సవాలు ప్రభుత్వ నియంత్రణ కాబోదు. సామర్థ్యాన్ని నిర్మించుకోవటమే అసలైన సవాలు. జాతీయస్థాయి వరకూ విస్తరించి వున్న సి.బి.ఐలో కేవలం 6000 మంది సిబ్బంది ఉన్నారు. వారిలో 2000 మంది మాత్రమే కేసులు పరిశోధించేవారు. **సి.బి.ఐ నమోదు చేస్తున్న కేసుల సంఖ్య ఏటా 1000 వరకూ మాత్రమే ఉంటోంది. జాతీయస్థాయిలో ఎదుర్కొంటున్న భయంకరమైన అవినీతి సమస్య దృష్ట్యా చూస్తే ఈ సంఖ్య బహుస్వల్పం.** సిబ్బంది కొరత, మౌలికవసతులు, సామర్థ్యం విషయాలలో ఎ.సి.బిల పరిస్థితి మరీ అధ్వాన్నంగా ఉంది. నానాటికీ విస్తరిస్తున్న అవినీతి సవాలును ఎదుర్కొని దేశానికి సమర్థవంతంగా సేవ చేయటానికి సి.బి.ఐని వచ్చే పదేళ్లలో దాదాపు పదిరెట్లు విస్తరించాల్సి ఉంటుంది. నిఘా యంత్రాంగం, ఫోరెన్సిక్ లాబొరేటరీలు, సాంకేతిక సదుపాయాలతోపాటు అవసరాన్ని బట్టి ఎక్కడికైనా చేరుకోగలిగేందుకు కావలసిన మౌలిక సదుపాయాల్ని కల్పించాలి. అదేతరహాలో రాష్ట్ర ఎ.సి.బిలలో సామర్థ్యాన్ని పెంచటం అవసరం. వీటన్నిటికీ బడ్జెట్ కేటాయింపులు కావాలి. పార్లమెంటు, ప్రభుత్వం చేతులో ఉండే బడ్జెట్‌లో కేటాయింపులు చేసి ఆ సంస్థలను విస్తరించి, వాటన్నిటికీ తగినన్ని వనరులు అందించేందుకు దృఢసంకల్పం, నిబద్ధత కావాలి. అమలు చేసే సంస్థలు పటిష్టంగా, ప్రభావశీలంగా లేకుండా ప్రపంచంలోని చట్టాలన్నిటినీ కలిపినా పరిస్థితిని మెరుగుపరచలేవు. ప్రత్యేక సిబ్బంది నియంత్రణకు సంబంధించి, ప్రభుత్వ పాత్ర అక్కర్లేదని తోసిపుచ్చలేం. ఎందుకంటే, వివిధ కోణాల నుంచి, వివిధ ఇతర ఏజెన్సీల నుంచి వచ్చే అధికారులు సి.బి.ఐలో ఉంటారు. అఖిలభారత సర్వీసులకు చెందినవారు కాబట్టి సీనియర్ ఐ.పి.ఎస్ అధికారులను కూడా రాష్ట్రాల నుంచి తీసుకుంటారు. ఫలితంగా, సమన్వయం, సీనియారిటీ, ఎన్‌క్యాడర్‌మెంట్, అధికారుల అందుబాటు, రాష్ట్రాల, మాతృసంస్థల ఆమోదం వంటి అంశాలను ప్రభుత్వం మాత్రమే నిర్వహించగలదు. కాబట్టి కొత్త బిల్లులో సి.బి.ఐకి స్వతంత్ర ప్రతిపత్తిలేదు అనే వాదన బలహీనమైనది, చర్చకు నిలబడదు. బలమైన, స్వతంత్ర ప్రతిపత్తిగల పరిశోధనా సంస్థను ఏర్పాటు చేయటంలో మనం చాలా జాగ్రత్తగా వ్యవహరించాలి. లేకుంటే, పాకిస్తాన్‌లోని ఐఎస్ఐలాగా సొంత ఎజెండా కలిగి, ఎవరికీ బాధ్యత వహించని ఒక సమాంతర ప్రభుత్వాన్ని సృష్టించినవారమవుతాం. కానీ అవినీతి కేసులలో ఢిల్లీ ప్రత్యేక పోలీసు చట్టం లోని సెక్షన్ 6ఎ, అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్

19ని, సీఆర్‌పీసీ సెక్షన్ 197ను కొనసాగించటంలో అర్థంలేదు. ఈ సెక్షన్లను తొలగించాలి లేదా సి.బి.ఐ తన విధినిర్వహణలో అవరోధాలను ఎదుర్కొనకుండా వాటిని సవరించాలి. అయినప్పటికీ ప్రాసిక్యూషన్‌కు ముందస్తు అనుమతి కావాలనుకుంటే, ఆ అధికారాన్ని లోక్‌పాల్‌కు అప్పచెప్పవచ్చు. ఈ ఏర్పాట్లు సి.బి.ఐ పూర్తి స్వతంత్ర ప్రతిపత్తికి గ్యారంటీనిస్తాయి.

సి.బి.ఐపై పర్యవేక్షణ విషయంలో రెండు బలమైన అభిప్రాయాలున్నట్టు కనిపిస్తోంది. సి.బి.ఐని ఒకే, ఏకీకృత లోక్‌పాల్ పర్యవేక్షణలో ఉంచాలని చాలామంది వాదిస్తున్నారు. ఎక్కువ అంశాలకు సంబంధించి సి.వి.సి పరిధిలో, లోక్‌పాల్ రిఫర్ చేసే కేసులకు సంబంధించి ఆ అంబుడ్స్‌మన్ పరిధిలో... ఇలా బహుళ పర్యవేక్షణలో సి.బి.ఐ ఉండకూడదన్నది వారి అభిప్రాయం. కానీ జవాబుదారీతనంలేని ఏకరూప సంస్థ వల్ల తలెత్తే విశృంఖల, ప్రమాదకర ధోరణుల పట్ల ప్రభుత్వం, చాలా పార్టీలు ఆందోళన చెందుతున్నట్టు కనిపిస్తోంది. అలాగే పార్లమెంటు ప్రతిష్ఠ, పార్లమెంటు బయటి శక్తుల చేతిలో కీలుబొమ్మగా మారకూడదన్న సభ్యుల ఆకాంక్ష వంటి అంశాలు కూడా ఉన్నాయి. ఫలితంగానే... కొంత గందరగోళంగా కనిపించినా, సి.బి.ఐకి సంబంధించి చాలా సంస్థాగత ఏర్పాట్లని ప్రతిపాదించారు.

ప్రభుత్వం, ప్రతిపక్షం, న్యాయవ్యవస్థ సమాన భాగస్వామ్యంతో ఉన్నత స్థాయి కమిటీతో సి.బి.ఐ డైరెక్టర్ నియామకం, ఇతర సీనియర్ అధికారుల నియామకానికి ప్రస్తుత నిబంధనలను కొనసాగించటం, మొత్తంగా సి.వి.సి పర్యవేక్షణ, సి.బి.ఐకి మార్గదర్శకత్వం చేస్తూ తాను రిఫర్ చేసిన కేసుల విషయంలో సి.బి.ఐని జవాబుదారీ చేసే అధికారం లోక్‌పాల్‌కు ఉండటం, సి.బి.ఐలో అవినీతి అంశాలపై చర్యలకు లోక్‌పాల్‌కు విశేషాధికారాలున్నాయి. **అయినా సి.బి.ఐకి పూర్తి స్వయంప్రతిపత్తి ఉంటుందని, ఆ సంస్థ ప్రభుత్వం చేతుల్లో కీలుబొమ్మగా ఉండదని దేశ ప్రజలకు విశ్వాసాన్ని కలిగించే బాధ్యత ప్రభుత్వం మీద, పార్లమెంటు మీద ఉంది. సి.వి.సి సభ్యులందరినీ లోక్‌పాల్‌లో ఎక్స్-అఫీషియో సభ్యులుగా చేయటం ద్వారా సి.బి.ఐ స్వతంత్ర ప్రతిపత్తి మీద ఉన్న అనుమానాలను చాలా సులభంగా నివృత్తి చేయవచ్చు.** సి.వి.సి చట్టం కింద నిర్దేశించినట్టు సి.వి.సి ప్రత్యేక సంస్థగానే కొనసాగుతుంది. కానీ సి.వి.సి ఛైర్మన్, సభ్యులు లోక్‌పాల్ ఎక్స్-అఫీషియో సభ్యులుగా ఉంటారు. వారిని నియమించటం, తొలగించటం లోక్‌పాల్ తరహాలోనే ఉంటుంది. ఆ విధంగా సి.వి.సి, లోక్‌పాల్‌ను సంధానం చేయవచ్చు. అయితే, సి.బి.ఐపై పర్యవేక్షణ, విజిలెన్స్, అవినీతి కేసులలో ప్రభుత్వానికి సలహాలు, అన్ని ప్రభుత్వ సంస్థలలో విజిలెన్స్ యంత్రాంగాన్ని నియంత్రించటం వంటి ప్రత్యేక బాధ్యతలు సి.వి.సితోనే ఉంటాయి. సి.వి.సి సభ్యుల అర్హత ప్రాతిపదికలు ఇప్పుడున్నట్టే కొనసాగుతాయి. అధికారులు ఏ నేపథ్యంలో పనిచేస్తుంటారు, నిర్ణయాలు ఎలా తీసుకుంటారు అనే అవగాహన కలిగివుండేందుకు వీలుగా ఒక సివిల్ సర్వీసు అధికారిని, ఒక పోలీసు అధికారిని, ఒక బ్యాంకర్ లేదా ఆర్థిక నిపుణుడిని సి.వి.సిలో నియమించే విధానం అలాగే ఉంటుంది. ఈ విధంగా సి.బి.ఐ స్వయంప్రతిపత్తిని కాపాడితే సమస్య పరిష్కారమవుతుంది.

ఇక రాష్ట్రాల హక్కులకు సంబంధించిన అంశం. అంతర్జాతీయ ఒప్పందాలు, తీర్మానాల అమలు విషయంలో రాష్ట్రాల జాబితాలోని అంశాలపై చట్టం చేయటానికి రాజ్యాంగంలోని

253వ అధికరణం పార్లమెంటుకు స్పష్టమైన అధికారాలనిస్తోంది. మే 1, 2011న ఐక్యరాజ్యసమితి అవినీతి వ్యతిరేక తీర్మానాన్ని భారతదేశం ధృవీకరించిన అనంతరం - రాష్ట్రాలకు కూడా వర్తించే ఆయా చట్టాల్ని చేయాల్సిన బాధ్యత పార్లమెంటుదే. **కేంద్రానికి ఉండే నిబంధనలే రాష్ట్రాలకూ లోక్‌పాల్ బిల్లులో ప్రతిపాదించారు. ఎటువంటి విచక్షణా లేదు. అదేసమయంలో రాష్ట్రాల అధికారాలు ఈ బిల్లు ద్వారా రాష్ట్రంలోనే ఉంటాయి, కేంద్రప్రభుత్వానికి బదిలీ కావు. లోకాయుక్త, ఇతర అధికారుల నియామకాలు పూర్తిగా రాష్ట్రాల పరిధిలోనే వుంటాయి. అవినీతి నిరోధక కేసులలో పరిశోధన, ప్రాసిక్యూషన్‌కు సంబంధించిన యధాక్రమంగా జరిగే అంశాలన్నీ పార్లమెంటు ఉమ్మడి జాబితా పరిధిలోకి... జాబితా 3లోని 1,2 అంశాల కిందకు వస్తాయి. వీటితోపాటు, ఆర్టికల్ 253 ప్రకారం అవినీతి ఆరోపణలున్న అధికారులకు సంబంధించిన అనుబంధ సర్వీస్ విషయాలు ఇప్పుడు పార్లమెంటు ఉమ్మడి జాబితా పరిధిలోకి వస్తాయి. అంతర్జాతీయ ఒప్పందాల అమలులో భాగంగా గతంలో పలు చట్టాలు రూపొందాయి.** మనీలాండరింగ్ చట్టం, మానవహక్కుల కమిషన్ చట్టాలు అందుకు ప్రధాన ఉదాహరణలు. సమాచారహక్కు చట్టం, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం రాష్ట్రాలకు కూడా వర్తిస్తూ అమలులోకి వచ్చాయి. పార్లమెంటు ఆ విధంగా తన అధికారంతో రాష్ట్రాలకూ చట్టాలు చేసిన సందర్భాలు ఇంతకుముందు స్పష్టంగా ఉన్నాయి. అలాగే నేరన్యాయ చట్టాలు- మన సిఆర్‌పిసి, సీపీసీ, ఎవిడెన్స్ యాక్ట్, ఐపీసీ తదితర చట్టాలన్నీ- పార్లమెంటే చేసి రాష్ట్రాలకు వర్తింపజేసినవే. వీటిలో ఏదీ రాష్ట్రాల హక్కులను కాలరాసింది కాదు. కొన్ని పార్టీల మధ్య అభిప్రాయభేదాలుండటం, పార్లమెంటులో మెజారిటీని పొందటానికి రాజీపడాల్సిన అవసరం దృష్ట్యా లోక్‌సభలో బిల్లులో సవరణ చేసి, రాష్ట్రాల ముందస్తు అంగీకారం తర్వాతే లోకాయుక్త చట్టాన్ని అక్కడ అమలు చేయాలని ఆమోదించారు. ఈ నేపథ్యంలో.. చట్టాన్ని ఆమోదించే రాష్ట్రాలకు మాత్రమే వర్తించేలా ఆ చట్టం చేయడం రాష్ట్రాల హక్కులకు భంగం కలిగిస్తుందనే వాదనలో పస లేదు.

అయినా, ఇప్పుడు మనం ఒక ప్రతిష్టంభనను ఎదుర్కొంటున్నాం. కొన్ని పార్టీల వితండవాదనతో లోక్‌పాల్ చట్టం రావటం ఆలస్యమవుతోంది. ఈ పరిస్థితిని పరిష్కరించేందుకు ఏం చేయాలి? ఇందుకోసం రెండు చర్యలు అవసరం. మొదటిది, చట్టాన్ని ఆరు అంశాలలో బలోపేతం చేసేందుకు ప్రభుత్వం అంగీకరించాలి- లోక్‌పాల్/లోకాయుక్తకు సుమోటో అధికారాలివ్వటం, లోక్‌పాల్‌కు సొంత నేరపరిశోధనావిభాగం ఏర్పాటు చేయటం, సి.వి.సి సభ్యులను లోక్‌పాల్‌లో ఎక్స్-అఫీషియో సభ్యులుగా చేయటం, ఢిల్లీ ప్రత్యేక పోలీసు ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టంలోని సెక్షన్ 6ఎను, అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 19ని, సి.ఆర్.పి.సిలోని సెక్షన్ 197ను తొలగించటం, సి.బి.ఐ విషయంలో ప్రతిపాదిస్తున్న లేక ఇప్పటికే ఉన్న నిబంధనలను రాష్ట్ర ఎ.సి.బిలకు కూడా వర్తింపచేయటం, స్థానిక ప్రభుత్వాలలో, ప్రతి జిల్లాలో దిగువస్థాయిలో అవినీతిని ఎదుర్కోవటానికి తగినంత సంఖ్యలో స్థానిక అంబుడ్స్‌మెన్‌ను లేదా లోకాధికారిలను నియమించుకునేందుకు లోకాయుక్తలకు అధికారాలివ్వటం. ఈ ఆరు నిబంధనలూ నిజమైన స్వతంత్ర ప్రతిపత్తిగల, ప్రభావశీలమైన

అవినీతి నిరోధక సంస్థల్ని ఏర్పాటు చేసి అంబుడ్స్‌మెన్‌ను పటిష్టంచేస్తాయి. ప్రస్తుతం బిల్లులో ఉన్న ఏర్పాట్లకి, ఇప్పుడు ప్రతిపాదించే ఆరు సవరణలకి వైరుధ్యం ఏమీ ఉండదు. అదేసమయంలో ఆయా సంస్థల నిర్మాణాన్ని ఈ మార్పులు ఏరకంగానూ బలహీనపరచవు. రెండోది, లోకాయుక్త నిబంధనలు చట్టంలో యధాతథంగా కొనసాగాలి. అయితే సవరించిన సెక్షన్ 1ను మరింత విశదీకరించి... శాసనసభలో తీర్మానం ద్వారా ఆమోదించిన తర్వాతే ఏ రాష్ట్రంలోనైనా లోకాయుక్త, ఎ.సి.బి నిబంధనలు వర్తిస్తాయని నిర్ద్వంద్వంగా ప్రకటించాలి. ఇది తిరోగమన చర్యే అయినా రాష్ట్రాల హక్కుల పేరుతో బిల్లును బలిపెట్టకుండా ప్రాంతీయ పార్టీల మద్దతును కూడగట్టేందుకు తప్పదు. రాజకీయ పార్టీలు– ముఖ్యంగా జాతీయపార్టీలు తమ నిబద్ధతను ఆచరణలో చూపాల్సి ఉంది. తాము అధికారంలో ఉన్న రాష్ట్రాలలో ఆ చట్టాన్ని వర్తింపచేయాలి లేదా ఆ రాష్ట్రాలలో అంతకంటే బలమైన చట్టాల్ని అమలు చేయాలి. ఈ చట్రంలో, బలమైన చట్టాల్ని అమలు చేయటానికి రాష్ట్రాలకు స్వేచ్ఛ ఉండాలి. కేంద్ర చట్టాన్ని అమలు చేసే క్రమంలో రాష్ట్రాలకు వెసులుబాటు ఉంటుంది. ఉదాహరణకు, రాష్ట్ర శాసనసభ కొత్త నిబంధనల్ని చేర్చుకోవచ్చు, కేంద్ర చట్టంలో ఉన్న నిబంధనల్ని సవరించుకోవచ్చు లేదా మొత్తంగా కొత్త చట్టాన్నే రాష్ట్రం అమలు చేయవచ్చు. ఆ రకమైన మార్పులన్నిటికీ సెక్షన్ 1 స్పష్టమైన అవకాశాల్ని కల్పిస్తే బిల్లు మీద వ్యతిరేకతని తొలగించవచ్చు.

**లోకాయుక్త బిల్లులో ఈ మెరుగుదలలు, రాజీలకు తోడు కొన్ని ఇతర చర్యల్ని కూడా చేపట్టాలి. సేవల్ని అందించటం, ఫిర్యాదుల పరిష్కారం (సిటిజన్స్ ఛార్టర్లు), విజిల్ బ్లోయర్స్ (ప్రజావేగుల) పరిరక్షణ, న్యాయవ్యవస్థ ప్రమాణాలు, జవాబుదారీతనం బిల్లుల్ని లోక్‌పాల్‌తో పాటే చట్టాలుగా చేయాలి. ఇప్పుడు ఇవి పార్లమెంటు ముందు ఉన్నాయి. వీటితోపాటు 2012లో కనీసం మరో మూడు చట్టాలు వస్తాయని నిర్దిష్ట హామీ ఇవ్వాలి.** హైకోర్టులలో న్యాయమూర్తుల నియామకానికి, తొలగింపునకు జాతీయ జ్యుడీషియల్ కమిషన్‌ను సంబంధిత రాజ్యాంగ నిబంధనల్ని సవరించటం ద్వారా తీసుకురావాలి. దీనివల్ల ఉన్నత న్యాయవ్యవస్థలో అక్రమాలకు అడ్డుకట్ట పడుతుంది. దిగువస్థాయి న్యాయవ్యవస్థలో నియామకాలకు, హైకోర్టు న్యాయమూర్తుల ఎంపికలో తగినంతమంది అర్హులు అందుబాటులో ఉండేందుకు ఐ.ఎ.ఎస్, ఐ.పి.ఎస్‌లతో సమానంగా కొత్తగా అఖిల భారత జ్యుడీషియల్ సర్వీస్‌ను ఏర్పాటు చేయాలి. లా కమిషన్ ముసాయిదా బిల్లు, సుప్రీంకోర్టు వ్యాఖ్యలు (ఎఐఆర్ 1996 ఎస్‌సి 2005) ప్రాతిపదికన స్మగ్లర్ల నియంత్రణ చట్టం, 1976 తరహాలో అవినీతి ప్రజాసేవకుల ఆస్తుల్ని జప్తుచేయటానికి శక్తివంతమైన, ప్రభావవంతమైన చట్టాన్ని తీసుకురావాలి. లోక్‌పాల్, లోకాయుక్తల చట్టంతోపాటు ఈ చట్టాల్ని కూడా తీసుకొస్తే, దృఢమైన, స్వతంత్రప్రతిపత్తిగల, చెక్కుచెదరని, ప్రభావశీలమైన అవినీతి నిరోధక వ్యవస్థను రూపొందించుకోగలం.

**లోక్‌పాల్, లోకాయుక్తపై వివాదాస్పద అంశాలను పరిష్కరించుకోవటానికి సమయం పడుతుందనుకుంటే, కాంగ్రెస్, బి.జె.పిలు ఆ ఘర్షణను పక్కనపెట్టి తొలుత రాజ్యాంగ సవరణను ఆమోదించాలి.** లోక్‌పాల్, లోకాయుక్తలకు స్వతంత్ర ప్రతిపత్తి, ప్రభావశీలత నిబంధలను స్థూలంగా పేర్కొంటూ, లోక్‌పాల్, లోకాయుక్తల ఏర్పాటును తప్పనిసరి చేస్తూ

రెండు పార్టీలూ రాజ్యాంగ సవరణను ప్రవేశపెట్టటం అవసరమని కొంతమంది ప్రముఖ న్యాయనిపుణులు అభిప్రాయపడుతున్నారు. లోక్‌పాల్ చట్టంలో వివాదాస్పద వివరాలను ఖరారు చేయటం, వాటిపై ఒక ఆమోదయోగ్య పరిష్కారానికి ప్రయత్నిస్తుండటం ఇవన్నీ కూడా చట్టపరంగా తప్పనిసరిగా చేయాల్సిన సంస్థాగత నిర్మాణాన్ని రాజ్యాంగంలో పొందుపరచటానికి ఆటంకాలు కానక్కర్లేదు. "రాష్ట్రాల హక్కుల" అంశం కూడా దీనివల్ల పూర్తిస్థాయిలో పరిష్కారమవుతుంది. ఇటీవల సభలో విఫలమైన రాజ్యాంగ సవరణ బిల్లు... లోక్‌పాల్/లోకాయుక్తలకు రాజ్యాంగప్రతిపత్తిని ప్రతిపాదించింది. ఇందులో వివాదాస్పద అంశాలేమీ లేవు. కాబట్టి విభేదాలని పక్కనపెట్టి దాన్ని ఆమోదించటం సాధ్యమవుతుంది. సుహృద్భావం, పరస్పర విశ్వాసం, అవినీతిని నియంత్రించాలనే నిజమైన సంకల్పం ఉంటే... ఒక ఆమోదయోగ్యమైన చట్టాన్ని త్వరితగతిన చేయటం ఏరకంగానూ కష్టం కాదు.

**ఇప్పటికైనా సమయం మించిపోలేదు. గత ఏడాది మనకు అనేక విలువైన పాఠాల్ని నేర్పింది. కొత్త సంవత్సరంలో ఆ పాఠాల్ని మనం ఆచరణలో అమలు చేయాలి. దేశవ్యాప్తంగా ప్రభావవంతమైన, స్వతంత్రమైన, అవినీతి వ్యతిరేక వ్యవస్థని, సంస్థల్ని ఏర్పాటు చేసుకునేందుకు విజ్ఞతతో, సమిష్టితత్వంతో వ్యవహరించాలి.** గత ఏడాది చవిచూసిన విద్వేషం, అపనమ్మకం, విరోధ భావం స్థానంలో సామరస్యత, సంకల్పం, పరస్పర గౌరవం భావాలను పెంపొందించుకోవాలి. మన జాతి గౌరవం, ఆత్మవిశ్వాసం, పాలనాప్రక్రియ పట్ల ప్రజలలో నమ్మకం, ప్రపంచంలో భారత్ ప్రతిష్ట, మనదేశం పట్ల పెట్టుబడిదారులకు విశ్వాసం... ఇవన్నీ ఈవేళ ప్రమాదంలో పడ్డాయి. విభేదాలను విస్మరించి, అందరం కలిసి నిర్ణయాత్మకంగా, వేగంగా వ్యవహరించాల్సిన సమయమిది. ■

# Lokpal - What Next ?

The year 2011 ended leaving dissatisfaction all round, and the much-anticipated law creating a strong, independent, high Ombudsman is delayed. Inevitably, there is a lot of blame-throwing and finger-pointing going on. What went wrong, and what can we do to set things right?

Even in the best case scenario, it is hard to persuade law makers to create a high ombudsman that will swiftly investigate and ensure punishment acts of corruption and wrong-doing by those in political executive, legislature and senior bureaucracy. It requires great resolve, tact, spirit of accommodation, and pragmatic approach. In this case, all players - government, political parties, opposition, and civil society - committed follies. The government failed to incorporate a few more key provisions inspiring confidence in the public; and where the Bill has good provisions, it failed to take, its alliance partners on board, and failed to effectively communicate the strong features of the Bill. Therefore its approach was reactive, defensive and delayed. The parties that opposed the Bill indulged in cynical grandstanding, and allowed the impossible best to be the enemy of the possible good. They allowed red-herring like "assault on states" to dominate the debate and kill the Bill, and went back on the commitment of the Parliament. Civil society, instead of understanding the complexity and showing respect, kept changing the goal posts and acted with unconcealed contempt and hostility. Now is the time for all players to take a deep breath, and spare some time for sober reflection.

The Lokpal and Lokayuktas Bill before Parliament has certain deficiencies. The Ombudsman has no suo motu powers and has no investigative agency of its own. The fetters on CBI and ACB still remain in respect of cases not monitored by Lokpal / Lokayukta in the form of prior government clearance for investigation (Section 6A of Delhi Special Police Establishment Act), and prior approval for prosecution (Section 19 of Prevention of Corruption Act, and Section 197 of CrPC). State ACBs remain completely under government control in respect of appointment of director and other officials, and

superintendence and guidance. These weaknesses need to be addressed.

However, the Bill did propose extremely strong and independent Ombudsmen. Everybody - PM, CM, Ministers, MPs, MLAs, senior officials - is brought within the jurisdiction of Lokpal / Lokayukta. Junior officials and employees too are brought under Lokpal through CVC. CBI director will be appointed by a totally bipartisan committee of PM, Leader of Opposition (LOP), and CJI, in which government has only one vote out of three. CBI officials will be appointed by a five member committee of the full CVC and two secretaries to government in consultation with the Director. The CBI and ACB will be accountable to Lokpal / Lokayukta in respect of all investigations ordered by them. Prosecution of cases and creation of special courts are within Lokpal / Lokayukta purview. Attachment of properties by Lokpal / Lokayukta, and confiscation by special courts are incorporated in the Bill. Provisions relating to appointment and removal of Lokpal / Lokayukta ensure their independence. All these and other provisions give real and substantive authority to Ombudsmen.

The talk of a weak and partisan Lokpal / Lokayukta is a sad reflection of political rhetoric divorced from facts. In particular, two issues dominated the Parliamentary debate, and derailed the legislation. They pertain to autonomy of CBI and Constitutionality of Lokayukta provisions. A detailed examination of these two issues would be useful in finding answers to resolve the impasse. The director of CBI will be appointed by the committee of PM, LOP and CJI. This is an extra-ordinary provision, which is not applicable even to the Constitutional authorities like Election Commission, CAG, UPSC etc. All officers of the rank of SP and above shall be appointed by the three-member CVC and two secretaries to government, and the five-member committee shall consult the Director on these appointments. CVC exercises general superintendence of CBI. In respect of cases referred by Lokpal, CBI will report to Lokpal. Similarly, CVC will report to Lokpal in respect of cases referred to it. In addition to all these provisions, Section 38 gives extra-ordinary powers to Lokpal in respect of corruption allegations against its own officers, and officers and employees of all anti-corruption agencies including CBI and CVC. Lokpal has powers of suspension, prosecution and disciplinary action against erring officials of all these agencies.

In the face of these provisions, it is churlish to argue that CBI will be under government control. The much-talked about administrative control of government is limited to two issues - budget and cadre control. Both these must be understood in perspective. CBI's real challenge in the future dispensation will not be government control. It will be capacity-building. There are only 6000 personnel in the CBI with nation-wide jurisdiction. Of these, only about 2000 are investigators. The number of corruption cases registered by CBI is of of the order of 1000 every year. Obviously, these are miniscule numbers in the face of a massive national problem. ACBs suffer even more in terms of inadequate staff, infrastructure and capacity. We need to have a plan and action programme to expand CBI almost ten-fold over the next ten years if the agency has to respond to the growing challenge and serve the country effectively. This should be coupled with adequate infrastructure for surveillance, forensic laboratories, communications and mobility. Similar capacity - enhancement is required in state ACBs. All these require significant budgetary commitments. While control of budget should remain with Parliament and government, there should be firm commitment to expand the agencies and provide adequate resources to them. All the laws in the world cannot improve the situation unless the enforcement agencies are strong and effective. Regarding cadre control, government's role cannot be dispensed with, because CBI is largely populated by officials of various other agencies drawn from a variety of sources. Even the senior IPS officials are drawn from states, because they belong to an All-India Service. Consequently, several matters of coordination, seniority, encadrement, availability of officials and consent of states and parent agencies can be handled only by the government. Therefore the argument that CBI, in the new dispensation, has no real autonomy is weak and unsustainable. Clearly, we have to be cautious in creating a strong, independent investigative agency, lest we create a state within-state like ISI with its own agenda, and accountable to none. But there is no case to retain Section 6A of DSPE Act, and Section 19 of PCA and Section 197 of CRPC in respect of corruption matters. These sections should be repealed, or amended suitably so that CBI is not fettered in its work. Prior sanction of prosecution, if still required, can be entrusted to Lokpal. That will guarantee full autonomy of CBI.

There seem to be two competing approaches on CBI's superinten-

dence. Many argue that CBI must be under the single, unified superintendence of Lokpal, instead of multiple loci of power - CVC for most matters, and Lokpal for matters related to cases referred by it. Government and many parties seem to be concerned about the dangers of a monolithic, unaccountable organization running amok. There may also be issues of Parliament's prestige, and the desire not to be seen to have been dictated by those outside Parliament. The result is a somewhat inelegant, but well-meant, combination of measures: CBI director's appointment by a high-powered Committee with equal participation of government, opposition and judiciary; retaining the existing provisions relating to appointment of other senior officers; overall superintendence by CVC; power of Lokpal to guide CBI and hold it to account on matters relating to the cases referred by it; and the overarching powers of Lokpal to deal with allegations of corruption in CBI. Perhaps one simple way of addressing the concerns of Parliament as well as civil society would be to make all members of CVC ex-officio members of Lokpal. CVC would remain as a separate entity with its mandate under CVC Act. But the chairman and members of CVC would be ex-officio members of Lokpal, and they would be appointed and removed in the same manner as Lokpal. CVC and Lokpal can thus be seamlessly integrated. However, the specialized functions of CVC including superintendence of CBI, advice to government on vigilance and corruption matters, and control of vigilance machinery in all government agencies will vest in CVC. CVC members' eligibility criteria will remain as they are now, and the practice of a civil servant, a police official, and a banker or financial expert being appointed to CVC will continue, as such a background is necessary to understand the context in which officials operate and decisions are made.

That leaves us with the issue of states' rights. Article 253 of the Constitution clearly gives Parliament the power to legislate in respect of state subjects for implementing international treaties and conventions. After ratification of UNCAC on May 1, 2011, Parliament has the obligation to make the law applicable to states. The Bill provides for the same provisions for states as for the union. There is no discrimination. The Bill does not seek to transfer powers to the union government. Appointment of Lokayukta and all other related matter are dealt within states. All procedural matters in relation to investigation and prosecution of anti-corruption cases are in any case under

Parliament's concurrent jurisdiction under items one and two of List III. All incidental service matters will now come under Parliament's concurrent jurisdiction under Article 253. Several laws have been made earlier in pursuance of international conventions - the laws on money laundering and human rights commission are prime examples. Laws like Right to Information Act and National Rural Employment Guarantee Act have been enacted applicable to states. Precedents invoking Parliament's jurisdiction clearly exist. All our procedural and criminal laws - CrPC, CPC, Evidence Act, IPC etc have been made by Parliament, and are applicable to states. None of them is seen as an encroachment of states' rights. In any case, in deference to the wishes of certain parties and in recognition of the need for compromise to obtain Parliamentary majority, The Bill has been amended in Lok Sabha providing for application of the law to states only with their prior consent. Given these circumstances, the argument that states' rights are violated by making a law that would apply to only those states that consent to it is unsustainable.

Now, we have an impasse. What can be done to salvage the situation? The following two steps would be helpful. First, government should be willing to strengthen the law in six respects - Suo motu powers to Lokpal / Lokyukta; creation of Lokpal's own investigative agency; making CVC members ex-officio members of Lokpal; repeal of Sec 6A of Delhi Special Police Establishment Act, and repeal or amendments of Sec 19 of Prevention of Corruption Act and Section 197 of Cr PC; same provisions to apply to state ACBs as are contemplated, or already exist, in respect of CBI; and power to Lokayuktas to appoint required number of Local Ombudsmen or Lokadhikaris to deal with corruption in local authorities and at lower levels in each district, but under Lokayukta's control. These six provisions will create genuinely autonomous, effective, anti-corruption agencies, and strengthen the Ombudsmen. These measures would be in consonance with the present features of the Bill, and would not in any way weaken the architecture of the respective institutions. Second, the Lokayukta provisions should remain in the statute; but the language of amended Section 1 could be made even more explicit to unambiguously declare that the Lokayukta and ACB provisions apply to states only after their prior legislative assent by form of a resolution. This is a retrogressive step, but necessary to get the regional parties on board to ensure that the Bill is not sacrificed on

the altar of states' rights. Then the political parties - the national parties in particular will have the obligation to demonstrate their commitment in action, either by making the law applicable to states governed by them, or enacting even stronger laws in those states. In this framework, obviously the states should be free to enact stronger laws, and there should be flexibility in adoption of the Parliament's legislation. For instance, the state legislature could add new provisions, or amend existing provisions of central law. Or, the state could enact a new law altogether. Section 1 could explicitly provide for all such contingencies.

These improvements and compromises in the Lokpal legislation should be accompanied by other measures. The pending laws on service delivery and grievance redressal (citizen's charters), whistle-blowers' protection, and judicial standards and accountability should be enacted along with the Lokpal law. We should ensure that in 2012 at least three more new legislations are in place. The National Judicial Commission for appointment and removal of judges of Higher Courts should be brought in through amendment of the relevant Constitutional provisions, so that the distortions in higher judiciary are corrected. A new all-India Judicial Service should be created for recruiting sub-ordinate judiciary, and to serve as recruiting base for selection of judges of High Courts. And a strong and effective law for confiscation of properties of corrupt public servants similar to the SAFEMA Act, 1976 should be enacted on the lines of Law Commission's draft Bill, and Supreme Court's observations (AIR 1996 SC 2005). These legislative measures, together with Lokpal and Lokayuktas Act, will create a robust, strong, independent, deterrent and effective anti-corruption regime.

If, for some reason, resolution of the issues on Lokpal and Lokayukta takes time, one way out would be for Congress and BJP to bury the hatchet and approve the Constitutional amendment in the first instance. Some eminent jurists believe it may be worthwhile enacting the Constitutional amendment with bipartisan support outlining the general principles of independence and effectiveness, and making it mandatory for Lokpal and Lokayuktas to be established. The finalizing of details and hammering out an acceptable compromise need not hold up a mandatory institutional framework being incorporated in the Constitution. This will also address the issue of "rights of states" once and for all. The failed Constitutional amend-

ment Bill provides for the appropriate legislature making the laws governing the details of Lokpal / Lokayukta. This will address both the need for Constitutional mandate and the federal principle. In reality, there is no realistic reason why an acceptable legislation cannot be enacted soon, provided there is good will, mutual trust, and genuine resolve to confront corruption.

It is never too late to act. The last year has taught us valuable lessons. In the new year we should apply these lessons, and act wisely and in concert to ensure creation of effective, independent, anti-corruption regimes and institutions all across the country. The bitterness, mistrust and acrimony of the past year must give way to greater harmony, resolve, and mutual respect. The nation's self-image and self-esteem, people's confidence in governance process, and India's global reputation and investor confidence in the nation are all at stake. It is time to act decisively and swiftly. ■

*The author is the founder and President of*
*Lok Satta Party - new politics for the new generation;*
*Email: info@loksattaparty.com; jp@loksattaparty.com*
*Url: www.loksatta.org*

"It is never too late to act. The last year has taught us valuable lessons. In the new year we should apply these lessons, and act wisely and in concert to ensure creation of effective, independent, anti-corruption regimes and institutions all across the country. The bitterness, mistrust and acrimony of the past year must give way to greater harmony, resolve, and mutual respect. The nation's self-image and self-esteem, people's confidence in governance process, and India's global reputation and investor confidence in the nation are all at stake. It is time to act decisively and swiftly."



Dr. Jayaprakash Narayan

*President, Lok Satta Party*

January 2012